తొవ్వ

# సోనియాగాంధీ ఆరోగ్యంగా ఉండాలి

## ముసలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



కొత్తగూడ జూన్ 9 తొవ్వ :ఆరోగ్య సమస్యలతో కొంత కాలంగా బాధపడుతున్న కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ గత మూడు రోజుల క్రితం ఆస్పత్రి లో చికిత్స పొందుతున్న తరుణంలో  కాంగ్రెస్ పార్టీ అధినేత్రి త్వరగా కోలుకోవాలని శ్రీ గుంజేడు ముసలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎన్ ఎస్ యూ ఐ ఉమ్మడి కొత్తగూడ మండల అధ్యక్షులు బానోత్ వినోద్ నాయక్

# అమరజీవి ...విప్లవ జోహార్లు ....

అమర యోధుడు కామ్రేడ్ సుధాకర్  అంతిమయాత్ర ఏలూరులోని ప్రగడవరం చింతపూడి లో నిర్వహించారు ఈ కార్యక్రామానికి  పౌర హక్కుల సంఘాలు,ప్రజాసంఘాలు విప్లవ సానుభూతిపరులు, అమరుల బంధుమిత్రుల సంఘం, ప్రజలు పెద్ద ఎత్తున ఎర్రజెండాలు చేతపూని కామ్రేడ్ సుధాకర్ అన్నకు  జోహార్లు కొనసాగిస్తాం అమరవీరుల ఆశయాలు కొనసాగిస్తాం అంటూ అమరయోధుడికి వినమ్ర విప్లవ జోహార్లు అర్పించారు

# ఛత్తీస్ ఘడ్ పోలీసు వాహనంపేల్చివేత

## బ్లాస్ట్ చేసిన మావోయిస్టులు

### డీఎస్పీ ఆకాశరావు మృతి సహా పలువురు జవాన్లకు గాయాలు

**తొవ్వ ,ప్రతినిధి ,జూన్ 09:**
ఆపరేషన్ కగార్ పేరుతో భద్ర తా దళాలు వరుస ఎన్ కౌంటర్లు చేస్తున్న క్రమంలో మావోయిస్టులు పోలీసులకు షాక్ ఇచ్చారు. ఛత్తీస్ గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లా డోంద్రా సమీపంలో సోమవారం  ఉదయం ఐఈ డీ బాంబుతో పోలీసుల వాహనా న్ని పేల్చివేశారు. ఈ ఘటనలో కొంటా డివిజన్ ఏఎస్పీ ఆకాశ్రరా వు తీవ్రగాయాలతో మృతి చెందారు  అలాగే డీఎస్పీతోపాటు మరి కొందరు జవాన్లకు కూడా గాయా లు కాగా అప్రమత్తమైన సిబ్బంది. ఆస్పత్రికి తరలించి చికిత్స అంది స్తున్నారు. మావోయిస్టులు రేపు భారత్ బంద్కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఏఎస్పీ సిబ్బందితో కలిసి ఫుట్ పెట్రోలింగ్ నిర్వహి స్తుండగా ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది.





# భట్టికి హోంశాఖ!

**వాకిటి శ్రీహరికి మున్సిపల్? శ్రీధర్ బాబుకు ఆర్థిక శాఖ? ఢిల్లీకి పయనమైన సీఎం రేవంత్**

**మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై అధిష్టానంతో చర్చలు**




తొవ్వ ప్రతినిధి ,జూన్ 09:
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీమ్ లో  కొత్తగా మరో ముగ్గురు మంత్రులు చేరగా, వారికి ఏయే శాఖలు కేటాయిస్తారనేది ఇప్పుడు చర్చనీయాశంగా మారింది. సీఎం వద్ద ఉన్న శాఖలనే కేటాయి స్తారా లేక మొత్తం శాఖలను ప్రక్షాళన చేసి ఇతర మంత్రుల వద్ద ఉన్న శాఖలను సైతం మార్చివేస్తారా? అనేది ఉత్కంఠగా మారింది. ఈ నేపథ్యంలో ఇవాళ ఉదయం సీఎం రేవంత్ ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. మరికాసేపట్లో ఆయన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పెద్దలతో భేటీ కాబోతున్నారు. మంత్రుల శాఖల పునర్వ్యవస్థీకరణపై పార్టీ పెద్దలతో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్య కేసుల కీలక దశలో..ప్రస్తుతం ఉన్న మంత్రుల వద్ద కొంతమందికి రెండు మూడు శాఖలు ఉండగా వారి పనితీరుపై పూర్తి వివరాలతో ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే పలువురు సీనియర్ మంత్రులకు సంబంధించి శాఖల్లో మార్పు ఉండబోతున్నట్లు చర్చ జరుగుతోంది. ముఖ్యంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకుహోంశాఖను కేటాయించబోతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఫోన్ ట్యాపింగ్, ఇతర ముఖ్యమైన కేసులు కీలక దశలో ఉన్నాయి. నిన్న ప్రమాణ స్వీకారం చేసిన కొత్త మంత్రుల ముగ్గురూ తొలిసారి గెలిచిన ఎమ్మెల్యేలే కావడంతో వీరికి హోంశాఖను అప్పగించకుండా అనుభవం కలిగిన భట్టి విక్రమార్కకు అప్పగించే యోచనలో ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇక శ్రీధర్ బాబుకు ఆర్థిక శాఖ, వాకిటి శ్రీహరికి మున్సిపల్ శాఖ, అడ్లూరికి ఎస్సీ సంక్షేమం, వివేకు విద్యా శాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. ఆర్థిక, పౌరసరఫరాల శాఖల మర్పుపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. శ్రీధర్ బాబుకు ఐటీతో పాటు ఇతర శాఖలు కేటాయించనున్నట్లు సమాచారం. ఇవాళ సాయంత్రం లేదా రేపటిలోగా ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.